# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

బుధవారం 6-08-2025 పేజీలు : 9




### విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని

# సహించేదిలేదు

## కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి( ఆగష్టు05):**
విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం మండలంలోని కొర్కిశాల కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు(సోమవారం )పురుగుపడిన అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన నలుగురు వంటమనుషులు ఉమాదేవి,రజిత, సరిత,లక్ష్మిలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.కొత్తగా నియమితులైన వంటవాళ్లతో ముఖాముఖి మాట్లాడి మంచిగా వంట చేయాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యతకు కట్టుబడాలని, పాడైన బియ్యం, సరుకులు వినియోగించొద్దని స్పష్టం చేశారు.జిల్లాలోని 62 సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు వారి సమస్యలను తెలియచేయడానికి వీలుగా ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఫిర్యాదుల బాక్స్ కు తాళం వేయాలని విద్యార్థులు తమ సమస్యలను ఆ పెట్టెల్లో స్వేచ్ఛగా వ్రాసి వేయాలని, ప్రతి వారం వాటిని తెరచి సమస్యలు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మిగతా 2లో...





### పారదర్శకంగా త్వరితగతిన

# రీ సర్వే నిర్వహించాలి

- రీ సర్వే కు రైతులు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

4 లో..



## కొత్త దుకాణాలు

# లేనట్లేనా..!

9 లో..

**జగిత్యాల, ఆగస్టు 5 :** ప్రభుత్వం జిల్లాలో అదనపు మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. ఇప్పటివరకు ఉన్న పాత దుకాణాలకు మాత్రమే త్వరలో టెండర్లు కోసం షెడ్యూల్ జారీ చేసేందుకు ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తోంది. సాధారణంగా ఉన్న దుకాణాల కంటే అదనంగా పెంచాలంటే కొత్త జనాభా లెక్కలు రావాల్సి ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం సగటున ప్రతి 5 వేల మందికి ఒక మద్యం దుకాణం చొప్పున అధికారులు గతంలోనే పెంచారు.

## పచ్చదనమే ప్రకృతికి అందం

- మానవ మనుగడకు మనిషికి ఆహ్లాదకరం
- పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎస్సై రాజేష్ రెడ్డి

9 లో..

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**చిట్యాల ( ప్రజా జ్యోతి) ఆగస్టు 5:** మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పెండ్లి రవి, కంచు చంద్రమ్మ లు ఇటీవల మరణించగా వారి చిత్రపటాల కు జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి రవి, యూత్ అధ్యక్షుడు రాంబాబు, చిట్యాల టౌన్ యూత్ అధ్యక్షులు అల్లం రాజు, కొత్తపల్లి రామచంద్రమూర్తి గోపగాని శివకృష్ణ, గోల్కొండ మహేష్, ఎలగొండ చిరంజీవి, గోపగాని వెంకటేశ్వర్లు, నీరటి నారాయణ, నాగిరెడ్డి శంకర్, కంచు తిరుపతి, గొర్రెటి ఓదెలు, గద్దల తిరుపతి, జన్నె జనార్ధన్, కలవేన ప్రవీణ్, నగరపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాలెంవాగు దాటుతుండగా ట్రాక్టర్ బోల్తా
### తృటిలో తప్పిన పెను ప్రమాదం

**వెంకటాపురం ఆగస్టు 05 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామానికి చెందిన గుమ్మెళ్ళ సత్యనారాయణ ట్రాక్టర్ బోల్తా పడింది. మంగళవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం గోదావరి ఇసుకపాయ పాలెంవాగు దాటి ఒడ్డు ఎక్కే క్రమంలో ఒక్కసారిగా ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ట్రాక్టర్ డ్రైవర్, అతనితో పాటు మరొక వ్యక్తి చాకచక్యంగా ట్రాక్టర్ పై నుండి దూకడంతో పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. పాలెంవాగులో బోల్తాపడి ఇసుకలో కూరుకుపోయిన ట్రాక్టర్ ను జెసిబి సహాయంతో బయటకు తీయడం జరిగింది. మండలంలోని పలు గ్రామాల ప్రజలు గోదావరి ఇసుక పాయ దాటి గడ్డమీద ఉన్న భూములలో వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలంలో పాయలో నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. గతంలో కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదానికి గురైన సంఘటన మర్చిపోకముందే మళ్లీ ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, ప్రభుత్వ అధికారులు వర్షాకాలంలో ప్రవహిస్తున్న వాగులు దాటోద్దని ఎంత అవగాహన కల్పించినా, తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు వాహనాలతో వాగులు దాటుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. మండల ప్రజలకు అత్యధికంగా లంక భూములు ఉండడంతో తప్పక వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా ప్రతి సంవత్సరం జరుగుతున్న ప్రమాద సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతులు, కూలీలు గడ్డ భూములకు వెళ్లే ఇసుక పాయ మీద మండల వ్యాప్తంగా రెండు, మూడు చోట్ల బ్రిడ్జిలను నిర్మించి ప్రమాదాలు జరగకుండా ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.



## తల్లిపాల వారోత్సవా లు

**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 5:**మండలంలోని జూకల్ 1వ సెంటర్ల లో తల్లిపాల వారోత్సవాలో భాగంగా గర్భవతి, బాలింతల, బరువు ,ఎత్తు చూసి వ్యక్తిగత శుభ్రత లోని 6 పద్ధతుల ద్వారా పిల్లలు, తల్లుల చేతులను శుభ్రపరచే విధానాన్ని వివరించారు. గర్భవతి దశనుండి తీసుకోవలసిన ఆహారం ఆరోగ్య ,ప్రభుత్వ హాస్పటల్ డెలివరీ గూర్చి తెలిపారు . ఇంటింటా తిరిగి కుటుంబ సభ్యులందరికీ టీచర్స్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అరుణ , కరుణ, మమత ,రజిత ,సరిత ,విజయలక్ష్మి, టీచర్స్ పాల్గొన్నారు.



## విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని సహించేదిలేదు_కలెక్టర్ రాహుల్ శర్మ





**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి( ఆగష్టు05):** విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని కొర్కిశాల కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు(సోమవారం )పురుగుపడిన అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన నలుగురు వంటమనుషులు ఉమాదేవి, రజిత, సరిత, లక్ష్మిలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కొత్తగా నియమితులైన వంటవాళ్లతో ముఖాముఖి మాట్లాడి మంచిగా వంట చేయాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యతకు కట్టుబడాలని, పాడైన బియ్యం, సరుకులు వినియోగించొద్దని స్పష్టం చేశారు. జిల్లాలోని 62 సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు వారి సమస్యలను తెలియచేయడానికి వీలుగా ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఫిర్యాదుల బాక్స్ కు తాళం వేయాలని విద్యార్థులు తమ సమస్యలను ఆ పెట్టెల్లో స్వేచ్ఛగా వ్రాసి వేయాలని, ప్రతి వారం వాటిని తెరచి సమస్యలు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యా శాఖ కార్యాలయంలో 9949194492, 9000996933, 9441924901 కంట్రోల్ రూము నంబర్లు ఏర్పాటు చేయాలని ఈ నంబర్లకు నేరుగా కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. అందిన సమాచారం గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అల్పాహారంలో పురుగుపడిన ఘటనపై ఎస్ ఓ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఈఓకు సూచించారు. 8, 9, 10వ తరగతులను పరిశీలించి విద్యార్థులతో ఆహార నాణ్యత అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాఠాలు చదివ?



## ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగష్టు 05):** కస్తూర్బా విద్యాలయ బాలికల విషయంలో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని బిసి, ఎస్సి, ఎస్టీ, జే ఏ సి,డిఎస్పీ నాయకులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని కోర్కిశాల గ్రామంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో గత సోమవారం రోజున ఉదయం పురుగులు ఉన్నటువంటి టిఫిన్ తినడం వల్ల 31 మంది బాలికలు అస్వస్థతకు గురైనారు. బుధవారం కస్తూర్బా విద్యాలయాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు మంద రమేష్, మండల అధ్యక్షుడు దూడపాక రాజు, ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీక్రిష్ణ సందర్శించారు. విద్యార్థుల అస్వస్థకు నిర్లక్ష్యం వహించినటువంటి హాస్టల్ అధికారులను ప్రిన్సిపాల్, వంట సిబ్బందిని సస్పెండ్ చేయాలని మౌలిక సదుపాయాలు బాలికలకు అందించాలని ప్రతిరోజు వంటగదిని పరిశీలించాలని హెల్త్ చెకప్ ప్రతినెల నిర్వహించాలని పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు.



## వికలాంగుల చేయూత మహా గర్జన విజయవంతం చేయండి



**శాయంపేట ఆగస్టు 5 ప్రజా జ్యోతి:** ఈనెల 7న వికలాంగుల పెన్షన్ పెంచాలని వికలాంగుల చేయూత మహా గర్జన సభను విజయవంతం చేయాలని మండల ఇంచార్జ్ మామిడి భాస్కర్ మాదిగ పిలుపునిచ్చారు. వారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ వైకే విశ్వనాథ్ మాదిగ, కందుకూరి సోమన్న మాదిగ, పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు 4016 నుండీ 6016 లు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 2016 నుండి 4016 పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7 హసన్పర్తి మండలం చింతగట్టులో ఎం టి ఆర్ గార్డెన్లో జరగబోయే ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం వెంకటేష్ మాదిగ మండల కో ఇన్చార్జ్, మారేపల్లి చిరంజీవి ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ,కనకం సురేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి, వి హెచ్ పి ఎస్ కొప్పుల గ్రామ అధ్యక్షులు జలుగూరి మహేష్, సామల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 7 న విశ్రాంత ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం

**తొర్రూరు, ఆగస్ట్ 5 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూరు మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూరు మండల శాఖ అసోసియేట్ అధ్యక్షుడు మన్నూరు కోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో నిర్వహిస్తున్న ఈ సర్వసభ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శి నివేదిక ఆర్థిక నివేదిక అందజేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరుగుతుందని కోటయ్య ఈ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మోహన్ రావు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు. తొర్రూరు మండల శాఖ సభ్యులందరూ విధిగా ఈ సమావేశానికి హాజరై నూతన కార్యవర్గం ఎన్నికల్లో పాల్గొనాలని కోటయ్య ఈ ప్రకటనలో కోరారు.

# పెంచికల్ పేట్ గ్రామంలో వరంగల్ శాస్త్రవేత్తలు పంట పొలాల సందర్శన



**ఎల్కతుర్తి ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం పెంచికల్ పేట గ్రామంలో మంగళవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,వరంగల్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ వెంకట్ రెడ్డి ప్రధాన శాస్త్రవేత్త, బృందం ఏ డి ఏ శ్రీ డి.ఆదిరెడ్డి ఆధ్వర్యంలో పంట పొలాల సందర్శన చేయడం జరిగింది. ఇందులో బాగంగా మొక్కజొన్న పంట లో పోషకాల లోపం నల్ల తామర పురుగుల ఉధృతిని గమనించారు. అదేవిధంగా పత్తిలో పేనుబంక, పచ్చదోమ తామర పురుగుల ఉధృతి ఉంది అని గమనించారు. ప్రస్తుతం బెట్ట పరిస్థితులలో పత్తిలో రసం పీల్చే పురుగుల బెడద ఎక్కువగా ఉన్నదని గుర్తించారు. వీటి నివారణకు ఆసిటమిప్రిడ్ 40 గ్రామ్స్ ఎకరానికి, థయామిత్రక్సమ్ 40 గ్రామ్స్ ఎకరానికి నీమ్ ఆయిల్ తో కలిపి పిచికారి చేయాలి అన్నారు. మొక్కజొన్నలో ఎరువుల యజమాన్యం చేపట్టాలని చెప్పారు. తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 400 గ్రామ్స్ ఎకరానికి పిచికారి చేయాలి అన్నారు. పెంచికలపేట గ్రామంలో మొక్కజొన్నలో పోషకాల లోపం గుర్తించడం జరిగింది, దీని నివారణకి గాను నత్రజని ఎరువులు మంచి పదను లో వేసుకోవాలి అదే విధంగా పై పాటుగా సూక్ష్మ పోషకాలైనటువంటి 19:19:19, లేదా మల్టీకే 10 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి, పిచికారీ చేసే టపుడు ఆకుల అడుగుభాగం పూర్తిగా తాడిసేలా జాగ్రత్త వహించాలి అలాగే సిఫారసు లేని బయో మందులను పిచికారీ చేయరాదు, ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకటరెడ్డి, డా. రాములు డా. పద్మజ, డా. మధు, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆది రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం రాజ్ కుమార్ ఎల్కతుర్తి ఏఈఓ తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్2 లో తల్లిపాల వారోత్సవాలు

**పాల ద్వారా పోషకాలు బిడ్డకు అంది శిశువు చక్కగా ఎదుగుతుంది**

**అవగాహన కల్పించిన టీచర్ గొడిశాల శోభారాణి**



**ఎల్కతుర్తి ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ 2లో తేదీ1/8/2025 శుక్రవారం నుండి 7/8/2025 గురువారం వరకు జరుగుచున్న తల్లిపాల వారోత్సవాల అవగాహన సదస్సులో మంగళవారం రోజున గొడిశాల శోభారాణి మాట్లాడుతూ. పుట్టబోయే చిన్నారులకు రెండు మూడు రోజుల లో వచ్చేపాలుముర్రు పాలు కచ్చితంగా శిశువుకు ఇవ్వాలి తల్లిపాలే ఆరు నెలల పాటు పట్టించాలి డబ్బా పాలు పట్టించకూడదు తల్లిపాలు తాగినట్టయితే చిన్నారులకు ఇమ్యూనిటీ పవర్ బాగా పెరుగుతుంది చిన్నారులకు ఎలాంటి జ్వరాలు రాకుండా ఉంటాయి శిశువు బరువును బట్టి పాలు అందించాలి తల్లులలో చైతన్యం తేవడానికి భారత ప్రభుత్వం చేపట్టిన పథకం బాలింతకు ప్రసవమయ్యాక కొన్ని రోజులపాటు తేలికగా జీర్ణమే బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలి అప్పుడే పాలు బిడ్డకు కావలసినన్ని పడతాయి ముఖ్యంగా శుద్ధమైన నెయ్యి ఎక్కువగా తినాలి రోజు మూడు నాలుగు గ్లాసుల పాలు తాగాలి. బీర, పొట్ల, సొర, కాకర, క్యారెట్, బీట్రూట్, బెండవంటి కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి ఆహారంలో మెంతులు,జీలకర్ర, గసగసాల,ఇంగువ, వాము,ధనియాలు ఎక్కువ వాడాలి ఇవి పాలుపడేలా చేయడంతో పాటురక్త స్రావంతగ్గించడానికి నొప్పులనుండి ఉపశమనానికి తోడ్పడుతాయి ఈ కార్యక్రమంలో కొమ్మిడి నైనిక, కొమ్మిడి వసంత, గుడెల్లి కళ్యాణి, అంచ సువర్ణ, ఐత కవిత, గొడిశాల గౌతమి గొడిశాల ప్రవలిక, నల్ల రజిత, పాములపర్తి గౌరీ, వీణవంక రాజశ్రీ, బోనగిరి సాయి దీపిక, కందారపు సుచరిత, కందారపు పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

**- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే - మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్**



**మరిపెడ,ఆగస్టు5(ప్రజాజ్యోతి):** కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు,ఆరోపణలు చేస్తుందనిమాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆరోపించారు.మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే రైతుల బాగు కోసం పని చేయాలని, సకాలంలో కాళేశ్వరం నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి బీసీలను మభ్య పెట్టె విధంగా డిల్లీ లో ధర్నా లు అంటూ నాటకాలు చేస్తున్నారు. హామీ ఇచ్చే ముందు రేవంత్ రెడ్డికి రాజ్యాంగా సవరణ చేయకుండా రిజర్వేషన్లు సాధ్యం కావని తెలియదా అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలు కోర్టులో పాడగించేందుకు ఎత్తుగడ వేస్తున్నారన్నారు.పాలన లేక గ్రామాల్లో వ్యవస్థలు లోపించాయని,కనీసం పారిశుధ్య యంత్రాలను కూడా మెయింటేన్ చేయలేని స్థితిలో జీపీలు ఉన్నాయన్నారు.జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను మభ్య పెట్టి చేతులెత్తేసిందన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మాజీ వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, మైనార్టీ నాయకులు మాజీ కో- ఆప్షన్ ఆయూబ్ పాషా,మక్బుద్, బీఆర్ఎస్ నాయకులు తేజావత్ రవీందర్,హరినాయక్,కాలు నాయక్,దిగజర్ల ముఖేష్,లూనావత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**వినతి పత్రాలతో వివరిస్తే పని కాదు**

**కమిషనర్ ను స్వయంగా కాలనీకి ఆహ్వానించిన మాజీ కౌన్సిలర్**

**త్వరితగతిన పనులను పరిష్కరిస్తామన్న కమిషనర్**





**పరకాల, ఆగస్టు 05, (ప్రజా జ్యోతి):** పరకాల పురపాలక సంఘం తొమ్మిదో వార్డ్ మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి పరకాల పట్టణంలోని ప్రజల సమస్యల పై వార్డు ప్రజల శ్రేయస్సు దృష్ట్యా పలుమార్లు పురపాలక సంఘం కమిషనర్ కు వినతిపత్రం సమర్పిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ విన్న వించుకున్న నేపథ్యంలో గత పాలకులు చూద్దాం చేద్దాం అని సమస్యను దాటి వేయడం తప్ప చేసింది ఏమీ లేదంటూ. పరకాల పట్టణంలోనే పలు సమస్యలకు పెట్టింది పేరైన తొమ్మిదో వార్డ్ ను కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని విన్నవించడంతో పరకాల పురపాలక సంఘం కమిషనర్ మంగళవారం రోజున తొమ్మిదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం అధికారులతో కమీషనర్ శ్రీనివాస కాలనీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ స్వయంగా వీక్షించడం జరిగింది. కాలనీలో డ్రైనేజీ సమస్య రోడ్ల సమస్య వర్షాకాలం వచ్చిందంటే కాలనీలలో ని కాలనీవాసులు ప్రజలు ఇండ్లలో నుండి బయటికి కాలు పెట్టలేని పరిస్థితి. వర్షాకాలంలో ముంపుకు గురై ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు అనేవారు ప్రజలను కాలనీవాసులను పరామర్శించుటకు ఫోటోలు దిగి పేపర్లో వార్తలు వేసుకోవడం తప్ప కాలనీకి ఒరిగింది ఏమీ లేదంటూ మాజీ కౌన్సిలర్ పూర్ణాచారి సమక్షంలో కాలనీవాసులు వాపోయారు. ఇప్పటి కైనా మా కాలనీలోని సమస్యలు పరిష్కరించి కాలనీ వాసులను ఆదుకోవాలని తొమ్మిదో వార్డ్ ప్రజలు కోరడమైనది.

# సమగ్ర సస్యరక్షణతో రైతులకు అధిక దిగబడులు


**టేకుమట్ల ఆగస్టు5 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని వరి, పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి ఎం.కళ్యాణి, వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది.పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రసం పీల్చుపురుగుల నివారణకై వేప నూనె ఎకరాకు లీటర్ మందు లేదా ఎసిఫేట్ 300 గ్రాముల మందు పిచికారి చేయాలి అంతేకాకుండా 1:4 నిష్పత్తిలో మోనోక్రోటోఫాస్ లేదా 1:20 నిష్పత్తిలో ఫ్లనికామైడ్ మందును నీటిలో కలుపుకొని బొట్టు పద్ధతి ద్వారా లేతకాండానికి అంటే విధంగా మొక్కకు రాయాలి అదేవిధంగా రసం పీల్చు పురుగు నివారణకు జిగురుఅట్టలు,కాయ తోలుచు పురుగు ఉనికితెలుసుకోవడానికి లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.నానో



యూరియాను పై పాటుగా పిచికారి చేయడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు.

# ఆహార భద్రత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నల్లబెల్లి, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ని రైతు వేదిక లో మంగళవారం ఏర్పాటుచేసిన ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదశాబ్ద కాలం నిరీక్షణకు ముగింపు పలుకుతూ ఇందిరమ్మ రాజ్యం రాగానే కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు.రాష్టంలో 95 లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం (ప్రతి వ్యక్తికి 6 కిలోలు)బహిరంగ మార్కెట్‌లో రూ.55 విలువైన సన్న బియ్యం ఇప్పుడు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రతి కుటుంబానికి 1200 రూపాయల సన్న బియ్యం నెలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు.నల్లబెల్లి మండలంలో కొత్తగా 1200 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు అయినాయని గతంలో ఉన్న 12400 రేషన్ కార్డ్ ల లో కొత్తగా కుటుంబ సభ్యులను చేర్చడం జరిగింది అన్నారు.అలాగే పది లక్షల వరకు ఉచిత వైద్యం రాజీవ్ ఆరోగ్యశ్రీతో అందిస్తూన్నామని అన్నారు. ఇది ప్రజల రాజ్యం ఇప్పటికే నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ




ఇండ్లను మంజూరి చేసామన్నారు.త్వరలోనే మరో నాలుగు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తాం అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కడ యూరియా కొరత లేదని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి. శ్రీనివాస్. ఆర్డీవో ఉమా రాణి. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డి ఎస్ ఓ. కిష్టయ్య. తహసిల్దార్ ముప్పు కృష్ణ. ఎంపీడీవో పసరగొండ రవి. ఏవో రజిత బన్న. ప్రభుత్వ అధికారులు. మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కిరాయి చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటాం

## మండల పరిషత్ కాంప్లెక్స్‌వ్యాపారుల సమావేశంలో

## - ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి



**మరిపెడ,ఆగస్టు05(ప్రజాజ్యోతి):**
మండల పరిషత్‌కాంప్లెక్స్ పరిధిలో ఉన్న వ్యాపారస్తులు కిరాయి చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులకు సూచించారు.మండల పరిషత్ కార్యాలయ కాంప్లెక్స్ వ్యాపారస్తులసమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలో 20 షాపులు ఉండగా అందులో పాత కాంప్లెక్స్ పరిధిలో నాలుగు షాపులు, కొత్త కాంప్లెక్స్ పరిధిలో ఏడుగురు కిరాయిలు చెల్లించడం లేదని రూ.. 1,30,360 బకాయిలు ఉన్నాయన్నారు.వారికి ఇచ్చిన గడువు పూర్తయిందని తెలిపారు. సకాలంలో బిల్లులు చెల్లించని సదరు వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటామని ఆయన వారిని హెచ్చరించారు.వారికి ఇచ్చిన గడువులోపు డబ్బులు చెల్లించాలని లేనియెడల వారికి కేటాయించిన కాంప్లెక్స్ ను రద్దు చేయడం జరుగుతుందని, దాంతోపాటు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.కాగా ఈ సమావేశంలో పాల్గొన్న వ్యాపారస్తులు మాట్లాడుతూ... వ్యాపార సముదాయాలకు అడ్డంగా చిల్లర దుకాణాలు కూరగాయ దుకాణాలు అడ్డొస్తున్నాయని,వ్యాపారాలు సక్రమంగా సాగక కిరాయిలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మెయిన్ రోడ్డు నుండి ఎంపీడీవో కాంప్లెక్స్ పరది వరకు అంగడి రోడ్డులో చిరు వ్యాపారస్తులనుతరలించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేస్తామని,పోలీసులు మున్సిపల్ కమిషనర్ ల సహకారంతో రోడ్లపై పెట్టిన షాపులను తొలగిస్తామని ఎంపీడీవో కాంప్లెక్స్ వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఎంపీఓ ధారావత్ సోమ్లా నాయక్, జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, పలు వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

# మీనాక్షి నటరాజన్ ను కలిసిన గోపతి రవి యాదవ్



**సంగెం,ఆగస్టు05(ప్రజాజ్యోతి):**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు గోపతి రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం రవి యాదవ్ మాట్లాడుతూ..బీసీలకు 42శాతం రిజర్వేషన్ ల కోసం చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి ఆమెతో కలిసి ట్రైన్లో దిల్లికి వెళ్ళమని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 05 (ప్రజాజ్యోతి) :**
అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని రంగాపురం గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణీలకు పనులకు వివరించడం జరిగింది. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, ఈ పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, సుభద్ర,, వైద్య సిబ్బంది, గర్భిణీలు బాలింతలు పిల్లలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# వసతి గృహాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):**
జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ నుండి వసతి గృహాల జిల్లా అధికారులు, వసతి గృహాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడిఓ లు, వార్డెన్స్ తో కలెక్టర్‌వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశిత మెనూ పాటించాలని వంట గదులు, సామాన్లు భద్ర పరచు గదులు, పారిశుధ్యం నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఆర్.ఓ ప్లాంట్లు పనితీరు, కూరగాయలు, మాంసం, పప్పుల సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి మూడు రోజులకు ఒక్కసారి ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని అన్నారు. బయటి నుండి వచ్చే భోజనం ఇతర పదార్థాలు వసతి గృహాలల్లోకి అనుమతించకూడదని, బయటి తిను పదార్థాల వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రత్యేక అధికారుల పరిశీలనను జిల్లా కేంద్రం నుండి మానిటరింగ్ చేయడం జరుగుతుందని,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై వీడియో ప్రజెంటేషన్ కార్యక్రమానికి తరలి వెళ్ళిన బి ఆర్ ఎస్ నాయకులు

**రాయపర్తి ఆగస్టు 5 ప్రజా జ్యోతిః**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంతెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర కార్యాలయంహైదరాబాద్ నందు ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై వీడియో ప్రజెంటేషన్ కార్యక్రమంను వరంగల్ జిల్లా నందు నర్సంపేట రోడ్ లో ఉన్న ఎస్ ఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన లైవ్ ప్రోగ్రాం లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అయిన మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మాజీ సర్పంచ్ లు కర్ర రవీందర్ రెడ్డి,



గారే నర్సయ్య, చిన్నల రాజబాబు, మాజీ దేవస్థానం డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య,మండల పార్టీ నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, దొమ్మటి సుభాష్, దేశబోయిన ఉపేందర్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, పెద్దగోళ్ళ రాజు, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్, పిరని రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం కరపత్రాలు ఆవిష్కరణ

**మరిపెడ,ఆగస్టు05(ప్రజాజ్యోతి)ః**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్,మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాషిపాంగు రవికాంత్,తొమ్మిదవ వార్డులో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,మరిపెడ మండల యుత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం,రాష్ట్ర రెండవ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు



ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు చింత వెంకన్న,కార్యవర్గ సభ్యులు,తప్పెట్ల సైదులు,చింత దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగ్స్, పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ

**లిగ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 350 మంది పేద విద్యార్థులకు అందజేత**

**మంగపేట ఆగస్టు 05 ప్రజాజ్యోతి:**
మండలంలోని గంపోనీగూడెం, పాత నర్సాపూర్, అబ్బాయిగూడెం, తిమ్మంపేట, బాలన్నగూడెం, శనగకుంట నరసింహసాగర్, నరేంద్రరావుపేట తదితర ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 350 మంది నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు మండల విధ్యాశాఖాధికారిణి పోదెం మేనక, ఎస్సై శ్రీకాంత్ అధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్, పెన్నులు,నోట్ పుస్తకాలు 1,2 ,3 తరగతులకు నాలుగు నోట్ బుక్స్ మరియు 5 తరగతి విధ్యార్థులకు ఐదు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఎంఈఓ మేనక మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి



స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, జి.యస్.యస్ ప్రతినిధులు కే.పుల్లారావు, ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య, పి.ప్రశాంత్, కే.ఏసుబాబు, ఎం.నగేశ్, కే.లక్ష్మణ్, కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు పుట్టినప్పటి నుండి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి

**- ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు**

**పర్వతగిరి, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)ః**
పర్వతగిరి మండలకేంద్రంలోని మూడవ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్ మంజు భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తామని బిడ్డకు పుట్టినప్పటి నుండి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని తెలిపారు. పుట్టిన గంటలోపు తల్లి యొక్క పసుపు రంగు చిక్కటి పాలు అనగా ముర్రుపాలు అమృతం వంటిదని ఆ పాలను మాత్రమే తాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం ఎస్టర్ హాజరై మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఎంత ముఖ్య అవసరమో



తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ ప్రశాంతి, అంగన్వాడి ఆయా భాగ్యలక్ష్మి, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లోర్ వాకర్ దివ్యంగులకు వీల్ చైర్ల పంపిణీ



**వరంగల్ సిటీ, ఆగస్టు04 (ప్రజాజ్యోతి):**
సామాజిక సేవకులు బోగ్గరపు రామకృష్ణ ఆధ్వర్యంలో నగరానికి చెందిన శిల్పా పుట్టినరోజు సందర్భంగా వారి భర్త వడ్లకుంట రాఘవేంద్ర, కుమార్తె అభినయ లు వరంగల్ జిల్లాలోని ముగ్గురు ఫ్లోర్ వాకర్ దివ్యంగులకు వీల్ చైర్లను సోమవారం నగరంలోని ఉర్సు బీరన్న దేవాలయంలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఇలా దాతల సహాయంతో నిరుపేద దివ్యాంగులకు ఉచితంగా వీల్ చైర్లు ఇప్పిస్తున్న రామకృష్ణకి మరియు వారికి సహకరిస్తున్న దాతలకు, వారి కుటుంబ సభ్యులకు దివ్యాంగుల సంఘం బాధ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు,కుమ్మరి శారద మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## “అనాధ చిన్నోడు”..కీ అండగా డాక్టర్ కాళీప్రసాద్

**సంగెం,ఆగస్టు05(ప్రజాజ్యోతి):**మండలంలోని లోహిత గ్రామానికి చెందిన



గరిక శ్రీను ఇటీవల మరణించగా ఆయన భార్య కొద్ది సంవత్సరాల క్రితం చనిపోయింది. వీరి కుమారుడైన తేజ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోగా అనాధగా మారాడు. ప్రస్తుతం ఎనిమిదవ తరగతి చదువుతున్న తేజకు సుమారు పదివేల విలువచేసే హాస్టల్ సామాగ్రిని మంగళవారం రోజున బీజేపీ కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ ఉచితంగా అందజేశారు. తేజ చదువుల కోసం తన వంతు సహాయం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి,మండల స్థానిక సంస్థల ఇన్చార్జి కూతురు రాజు,మండల ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్,లోహిత పోలింగ్ బూత్ అధ్యక్షులు గుర్రం సదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జగనా తండాలో పోలీసుల కార్డెన్ సెర్చ్..

**-సిఐ రవికుమార్.**



**బయ్యారం,ఆగస్టు 5. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని జగనా తండాలో మంగళవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాలతో సిఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కార్డెన్ చర్చ్ సందర్భంగా సరైన పత్రాలు,నెంబర్ ప్లేట్ లేని 13 టూ వీలర్ వాహనాలను,బెల్టుషాపులలో 5000 రూపాయల విలువగల మద్యం బాటిల్స్ సిజ్ చేసి, 600 లీటర్ల గుడుంబా పానకం, 40 లీటర్ల గుడుంబా ను ధ్వంసం చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా ఏ కార్యక్రమాలు చేసినా అది నేరమని,చట్టానికి లోబడి ప్రతి వ్యక్తి నడుచుకోవాలని, లేనియెడల క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై పాషా, 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

**హసన్ పర్తి,ఆగస్టు-5(ప్రజాజ్యోతి):**హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.



లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్, ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు జరిపిన చెల్లింపుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ పరిశీలన సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శ్రీ సి. హెచ్. రవి, డిప్యూటీ ఈహెచ్ఓ (హౌసింగ్) శ్రీ సిద్ధార్థ, హౌసింగ్ ఈఈ శ్రీ సి. హెచ్. ప్రసాద్, తహసిల్దార్ శ్రీమతి సి. హెచ్. సరిత, హౌసింగ్ ఏఈ హేమలత, పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- ఆర్య వైశ్య సంఘంలో విబేధాలు సృష్టించాలని చూస్తున్నారు
- అనారోగ్య సమస్యలతోనే దూరంగా ఉన్న
- త్వరలో సంఘానికి ఎన్నికలు చేపట్టి నూతన కమిటీని ఎన్నుకుంటాం
- పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు గుండా ప్రకాష్ రావు

**వరంగల్ సిటీ, ఆగస్టు 05(ప్రజాజ్యోతి):**నగరంలోని వరంగల్ చౌరస్తాలో గల పట్టణ ఆర్యవైశ్య భవన్ లో అధ్యక్షులు గుండా ప్రకాష్ రావు అధ్యక్షతన మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. గత కొంతకాలంగా పట్టణ ఆర్యవైశ్య సంఘంలో ఆర్థిక అవకతవకలు జరిగినట్లు వస్తున్న



ఆరోపణలపై గుండా ప్రకాష్ రావు సంఘ కార్యవర్గ సభ్యులతో కలిసి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గట్టు మహేష్ బాబు ఎలాంటి ఆధారం లేకుండా నాపై ఇష్టం వచ్చినట్లు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు. దానికి ఖచ్చితంగా సమాధానం చెప్పాల్సిన సమయం వస్తుందన్నారు. గతంలో వైశ్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ డబ్బులుసత్రం పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసి లెక్కపత్రం చూపని చరిత్ర గట్టు మహేష్ బాబుది అన్నారు. నా హయంలో ఆర్య వైశ్య పేదింటి అమ్మాయిలకు సంఘం ద్వారా ఆర్థికంగా సహాయం చెయ్యడం జరుగుతుంది. ఆర్య వైశ్యులలో ఆర్థికంగా డబ్బులు లేనివారికి, జీవనోపాదికి డబ్బులు ఇవ్వడం, ఆరోగ్య సమస్యలకు ఆర్థికంగా సహాయం చేస్తు ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నాం. వరంగల్ నగరంలో నేను మేయర్ గా ఉన్న సమయంలో కులమతాలకు అతీతంగా దేవాలాయాలకు, మసీదులకు కోట్ల రూపాయలతో నిధులు ఇచ్చిన చరిత్ర నాది. ఒక కార్పొరేటర్, మేయర్ గా చేసి బాధ్యతాయుమైన స్థానంలో ఉన్న వాడిని నేను, నీకు ఎం చరిత్ర ఉంది ఆర్య వైశ్య సంఘం హాస్టల్ ట్రస్ట్ కోశాధికారిగా ఉన్న గట్టు మహేష్ బాబు భాధ్యతలు చేపట్టకుండా ఉంటే నాకు (గుండా ప్రకాష్) బాధ్యతలు అప్పగించారు. హాస్టల్ బిల్డింగ్ కట్టే బాధ్యత తీసుకోకుండా ఒక వ్యక్తిని మధ్యలో పెట్టి అడ్డుపుల్ల పెట్టావు. రాజకీయాలను సంఘంలో పెట్టి విభేదాలు పెట్టాలని చూస్తున్నావు. మంత్రి కొండా సురేఖ మరియు కొండా మురళి ను సైతం మిస్ గైడ్ చెయ్యడం జరుగుతుంది. ఇలాంటి పనికిమాలిన చర్యలు చేస్తే గట్టు మహేష్ బాబు పై కరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఆర్య వైశ్య ఫైనాన్స్ కార్పొరేషన్ సంఘం మళ్ళీ యదా విధిగా నడుస్తుంది. సభ్యులు వచ్చి డబ్బులు కడుతున్నారు. త్వరలో సంఘానికి సంబంధించినటువంటి చట్టపరమైన చర్యలన్నీ తీసుకొని, సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. గట్టు మహేష్ బాబుకు సపోర్ట్ చేసేవారిబికి తెలుపుతున్న మహేష్ బాబు కి సపోర్ట్ చేయకండి. సవాల్ చేస్తున్న వ్యక్తిగత ఆరోపణలు పక్కనపెట్టి ఆర్యవైశ్య సంఘం గురించి చర్చకు రా అని అన్నారు. మరోసారి ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు సీతారాం, ఇరుకుల్ల పాపారావు, వాసుదేవరావు, మల్యాల వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం

**బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు**


**ఆత్మకూరు, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో 100,101 వ బూత్ లో పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆత్మకూరు మండల నాయకులతో కలిసి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ.. కరపత్రాలు గ్రామ ప్రజలకు ఇస్తూ డోర్ స్టిక్కర్స్ వేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాటి ప్రయోజనాలు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ తెలంగాణలో మార్పులు రాలే బతుకులు మారలే.. కాంగ్రెస్ బిఆర్ఎస్ దొందు దొందే పెంక నుండి పొయ్యిలోకి తెలంగాణవికసిత గ్రామం కార్యక్రమంలో భాగంగా అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు చెందిన1.9 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేసి అందరికీ ఆకలి తీర్చింది బిజెపి 100 శాంతం ఇండ్లకు నల్లా నీరు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద 31.27 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామాల వీధి దీపాలకు ఎల్ఈడి బల్బుల పంపిణీతో గ్రామీణ సాధికారత సహకారం చేసింది బిజెపి నే అన్నారు. అన్నదాతకు అండగా కార్యక్రమంలో భాగంగా సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి సంవత్సరానికి 6000 రూపాయల పెట్టుబడి సాయం అందించింది బిజెపి ప్రభుత్వం అన్నారు. అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ 40,000 కోట్ల సబ్సిడీ లో అందించింది. పండించిన ప్రతి గింజలు కొంటువరి ధాన్యం సేకరణ పై 11 ఏళ్లలో 1.5 లక్షల కోట్లు వెచ్చించింది. యువత భవిత కోసం కార్యక్రమంలో భాగంగాఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత ఎదిగేలా ముద్ర యోజన ద్వారా 75.9 లక్షల ఖాతాల్లో 70,546.7 కోట్ల రుణాలు పంపిణీ చేసిందన్నారు. ఉపాధి అవకాశాలు అందుకునేలా యువతకు నైపుణ్య శిక్షణ, యోజన ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. ఆడబిడ్డ కు బిజెపి వందనం కార్యక్రమంలో ఒక భాగంగాకట్టెల పొయ్యి పొగ నుండి మహిళలకు విముక్తి కల్పిస్తూ ఉజ్వల యోజన తో గ్యాస్ సిలిండర్ల పంపిణీ, చట్టసభల్లో 33% రిజర్వేషన్లను ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సకారమైన మహిళ సాధికారత, మన మోదీ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగాప్రతి మారుమూల ప్రాంతానికి విద్య వైద్యాన్ని చేరువ చేస్తూ ఎయిమ్స్, సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీలో




ఏర్పాటు తెలంగాణ ఆర్థిక ప్రగతి ఊతమిస్తూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ టెక్స్టైల్ మీల్స్ అభివృద్ధికి ఆమోదం, తెలంగాణకు అత్యాధునిక సాంకేతికలతో 5 వందే భారత్ రైళ్ల కేటాయింపు ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామీణ అభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్న.. మోడీ సంకల్పం సహకారం కావాలన్నా... అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి.. చిత్తశుద్ధితో పని చేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారిని ఎంపిక చేసి బిజెపి బలపరుస్తుంది. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మీ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించడం భాగంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ బిజెపి మండల అద్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ భయ్య రాజు కిసాన్ మోర్చ నియోజవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఒబిసి జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ఎదులపురం శ్రావణ్, కుమార్ మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి, ఆచార్య రవ్వ శివప్రసాద్, మాజి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు మండల మహిళ మోర్చ అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, మండల ఉపాధ్యక్షుడు పిసాల సాంబయ్య, బూత్ అధ్యక్షులు పిట్టల స్వామి, మాచర్ల స్వామి, కుక్కల కుమారస్వామి, భయ్య శ్రీనివాస్, బూర దశరతం, వేముల సురేష్, సర్దార్, కార్యకర్తలు మన్నెం రాజిరెడ్డి, రాచర్ల నరేష్, కుక్కల సదానందం, బయ్య సతీష్, బయ్య సదానందం, కుక్కల రఘుపతి, టెంకు రాల రామారావు, పొదిల సారయ్య, తోట సునీల్, మంద రమేష్, బొల్లం నవీన్, పున్నం ఓదేలు తదితరుల పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగష్టు 05):**
మండలంలోని కొర్కిశాల కస్తూర్బా విద్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి బి అర్ ఎస్ నాయకులతో కలిసి బుధవారం సందర్శించారు.(సోమవారం) కస్తూర్బా విద్యాలయంలో పురుగుల అన్నం తిని వాంతులు, విరేచనాలతో 31మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనారు. బుధవారం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాణ్యత లేని కూరగాయల వంటతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమన్నారు. విద్యార్థులకు ఏదైనా సమస్య ఉంటే నాకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వండని తన ఫోన్ నెంబర్ ఇచ్చారు. విద్యార్థులు తినే ఆహారాన్ని విషంగా మార్చేస్తున్నారనిఈ సంఘటన ఉదయమే జరిగినప్పటికీ ఈ విషయం బయటకు రాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నప్పటికి విద్యార్థుల పరిస్థితి విషమించటంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వారికీ చికిత్స అందించారని తెలిపారు. గత శుక్రవారం రోజున ఇదే కస్తూర్బా స్కూల్ సందర్శించినపుడుకుళ్ళిపోయిన కూరగాయలు, సొరకాయలు ఉన్నాయని విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టాల్సినటువంటి



కూడా ఆహారం అందించడం లేదన్నారు. పప్పు ఒక చెంచా,ఉల్లిగడ్డ పులుసు చేసి పెట్టడం జరిగిందని చాలా మంది విద్యార్థులు చాలా తక్కువ కూర తక్కువ కలుపుకుని తింటూ కనబడగా ఎక్కువ క్వాంటిటీ ఇవ్వమని అదే రోజు చెప్పినట్లు గుర్తు చేశారు. మండలానికి సంబంధించినటువంటి ఇరిగేషన్ ఏఈ ఈ స్కూల్ కి స్పెషల్ ఆఫీసర్ గా ఇక్కడకు రావడం జరిగిందని అప్పుడు విషయం చెప్పడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మరి ఇంత నిర్లక్ష్యంగా ఉందనడానికి నిన్నొక్కటే రోజు మూడు స్కూల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలు. మొన్నటి రో

## వికలాంగులకు పెన్షన్ వెంటనే,6016, ఇవ్వాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి):** ఆగస్టు 5,వికలాంగుల పెన్షన్,6016 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు సకినాల మల్లయ్య డిమాండ్ చేశారు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు పెన్షన్ 6016 ఇస్తానని చెప్పి అమలు చేయని దుస్థితిలో ప్రభుత్వం వ్యవరిస్తుందని మల్లయ్య అన్నారు. వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాత్రంకార్యకర్తలకు మొగ్గ చూపుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని 6016 పెన్షన్ ఇవ్వాలని, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ఏడు శాతం రిజర్వేషన్ కల్పించాలని మల్లయ్య డిమాండ్ చేశారు.

## జీఎస్టీ ఐటీరిటర్న్స్ పై వ్యాపారులకు అవగాహన సదస్సు




**తొర్రూరు , ఆగస్ట్ 5 ( ప్రజా జ్యోతి ):**
తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్థానిక వ్యాపారస్తులకు జీఎస్టీ, ఐటి రిటర్న్స్ పై మంగళవారం చాంబర్ అధ్యక్షులు మచ్చ సురేష్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ అవగాహన సదస్సులో సి ఏ వరుణ్ కుమార్ జీఎస్టి ,ఐటి సమస్యలపై సభ్యుల ప్రశ్నలకు వరుణ్ కుమార్ సమాధానాలు ఇస్తూ వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడేటట్లు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే వ్యాపార అభివృద్ధి తో పాటు జన్మభూమి అభివృద్ధి కూడా వ్యాపార రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా రూపకల్పన చేసి పలువురికి ఉపాధి కల్పించే విధంగా తొర్రూర్ ప్రతిష్ట నిలిపే విధంగా కార్యాచరణ చేయాలని దానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చక్రపాణి , సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి హీరాధర్ కోశాధికారి శ్రీనివాస్ పత్రికా విలేకరులు సదాశివరావు రాంబాబు శ్రీనివాస్ మరియు ఛాంబర్ కార్యవర్గంతో పాటు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ గుర్తింపుతో సకాలంలో "చేయూత" ను అందించాలి

**- చేయూత పెన్షన్ రాష్ట్ర డైరెక్టర్ గోపాల్ రావు**

**వరంగల్ సిటీ, ఆగస్టు05(ప్రజాజ్యోతి):**చేయూత పెన్షన్లను ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా సకాలంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేయూత పెన్షన్ రాష్ట్ర డైరెక్టర్ గోపాల్ రావు సూచించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశానుసారం డిఆర్డిఏ ఆధ్వర్యంలో హనుమకొండ డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో ఎంపీడీవోలు, సెక్షన్ క్లర్కులకు, పంచాయతీ కార్యదర్శులకు మున్సిపల్ కమిషనర్లకు, బిల్ కలెక్టర్లకు చేయూత పెన్షన్ లపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో పెన్షన్ పంపిణీ వివరాలకు సంబంధించిన రిజిస్టర్ ల నమోదు తప్పనిసరి చేయాలి అని అన్నారు. అంతేకాకుండా మరణించిన పెన్షన్ దారులను వెంటనే ఆన్లైన్ నుండి తొలగించుటకు సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జెడ్పి సీఈవో రామిరెడ్డి డిఆర్డిఓ కౌసల్యదేవి డిపిఓ, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు వెంకటరమణ శంకర్ నాయక్ సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు రేవతి, దాసు ఏపీఎంలు సారయ్య, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంకా పెండింగ్ బిల్లుల కోసం నిరీక్షిస్తున్న మాజీ సర్పంచులు

- కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్లు
- విద్యుత్ కోతలు, అసంపూర్ణ ధాన్య సేకరణ
- కౌలు రైతు భరోసా లేకపోవడంతో అన్నదాతల అష్టకష్టాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మండల అధ్యక్షులు చీమల బిక్షపతి

**పర్వతగిరి, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చీమల బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికి బిజెపి – ప్రతి గడప గడపకి బూత్ అధ్యక్షుడు" 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్" పాల్గొని గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం అనే నినాదంతో గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మార్పురాలే, బతుకులు మారలే అని, కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందూ దొందే అని, అవినీతికి కంచుకోట కాంగ్రెస్, అవినీతిపై కట్టిన కోట బీఆర్ఎస్, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన కాంగ్రెస్. తమ పదవీకాలం ముగిసినా, ఇంకా పెండింగ్ బిల్లుల కోసం నిరీక్షిస్తున్న సర్పంచులు. కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్ళు. విద్యుత్ కోతలు, అసంపూర్ణ ధాన్య సేకరణ, కౌలు రైతు భరోసా లేకపోవడంతో అన్నదాతల అష్టకష్టాలు. 2500/- ఆర్థిక సాయం, ఉచిత స్కూటీలు, కల్యాణలక్ష్మి తులం బంగారం కోసం ఆడబిడ్డల ఎదురుచూపులు. గ్రామీణ అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్ అని ఆయన అన్నారు. సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి పెట్టుబడి సాయం అందించింది బిజెపి. అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ 40,000/- కోట్ల సబ్సిడీలు అందించిన బిజెపి. పండించిన ప్రతి గింజను కొంటూ వరి ధాన్య సేకరణపై 11ఏళ్లలో రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చించింది బిజెపి. అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు చెందిన 1.9 కోట్ల మంది లబ్దిదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేసి అందరి ఆకలి తీర్చింది బిజెపి. గ్రామీణ జీవనోపాధి మెరుగుపర్చడం కోసం 56 లక్షల మందికి పని కల్పించి 22,000/- కోట్లు వెచ్చించింది బిజెపి. చట్టసభల్లో 33% రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సాకరమైన మహిళా సాధికారత. గ్రామభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా.. మోదీ సంకల్పం సాకారం కావాలన్న.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి. చిత్తశుద్ధితో పని చేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోంది. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, మీ గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్, మండల ప్రభారి రేసు శ్రీనివాస్ మరియు మండల ప్రధాన కార్యదర్శి జాటోత్ రవి, ఉపాధ్యక్షులు గోనె సంపత్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చీమల చంద్రయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్, మండల ఉపాధ్యక్షులు పాయలి యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాదావత్ మారుతి, బూత్ అధ్యక్షులు నవీన్, భాస్కర్.వెంకన్న. కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తాటికాల నరసయ్య, సీనియర్ నాయకులు భోగ సుధాకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చెత్త తరలింపు వాహనాల సమాచారం ఐసిసిసి కి అనుసంధానం చేయాలి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**



**వరంగల్ సిటీ, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):**
చెత్త తరలింపు వాహనాల సమాచారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి) కి అనుసంధానం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సానిటేషన్ కు సంబంధించిన వాహనాలైన స్వచ్ఛ ఆటోలు చెత్త తరలింపు ట్రాక్టర్లు, జెసిబి లు, టిప్పర్లు అనుసంధానం చేయాలని, ఇట్టి వాహనాలు పనిచేస్తున్నాయా? వాహనాలు ఆగితే ఎందుచేత ఆగాయి అని ఐసిసిసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్ లలోని పార్కింగ్ ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా కేటాయించిన వాహనాలకు ప్రత్యేక గుర్తింపు నంబర్ లను కేటాయించడం జరిగిందని, అట్టి లింక్ ను వారికి అందజేసిన తర్వాత ఆప్ ద్వారా వాహన దారులు డౌన్లోడ్ చేసుకోవాలని తర్వాత సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, 24/7 డ్యూటీలో అందుబాటులో ఉండాలని, అలారం సిస్టమ్ పనిచేయాలని, డంప్ యార్డ్ లో ట్రాన్స్ఫర్ స్టేషన్ లను ఐసిసిసికి అనుసంధానించి పని చేసేలా చూడాలని డి సెంట్రలైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ కేంద్రాలను విలీన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, కాంపాక్టర్ లను పునరుద్ధరించి 3 వాట్స్ సామర్థ్యం తో ఒక్కో కాంపాక్టర్ ను ఏర్పాటు చేయాలని ఇంకా అదనంగా ఉన్న జవాన్ లను టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ లలో వినియోగించే విధంగా చూడాలని సిఎంహెచ్ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఏంహెచ్ఓ డా.రాజేష్, ఐటి మేనేజర్ రమేష్, ఐసిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న నాన్యమైన విద్యను అందుకుంటూ ఉన్నత స్థాయిలకు చేరుకోవాలి

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 05 (ప్రజాజ్యోతి) :** విద్యార్థినిలు ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని వయోజన విద్య డైరెక్టర్, జనగామ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి అన్నారు. మంగళవారం కొడకండ్ల మండల కేంద్రంలోని టిజిఆర్ఎస్, జెసి బాలికల గురుకుల పాఠశాలను తన బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల అభ్యాసన సామర్థ్యలను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యలు విద్యార్థినులకు చేరయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో ఉన్న వసతులు కావాల్సిన మౌలిక సదుపాయలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. గురుకులాల్లో ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను ఉపయోగించుకుంటూ ఉన్నత స్థానాలు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ధనరాజ్, జనగామ జిల్లా డీఈఓ ఆఫీస్ ఎఫ్ఏఓ భోజన్న, రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ భాస్కర్, జనగామ జిల్లా లైసెన్స్ ఆఫీసర్ విజయ్ కుమార్ రెడ్డి, జనగామ జిల్లా ఉల్లాస్ టాస్ శంకర్రావు, శైలజ, ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు, ఉన్నారు.



# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానపత్రం ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ కు అందజేత

### ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ తరఫున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం తేదీ 16%-08-%2025 శనివారం నుండి తేదీ 17%-08-%2025 ఆదివారం వరకు నిర్వహిస్తున్నామని ఈ వేడుకల కోసం అనుమతి ఇవ్వవలసిందిగా ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి కోరారు.శ్రీకృష్ణ జన్మాష్టమి కరపత్రములను ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించి అనుమతి అందించి వేడుకలకు తప్పకుండా హాజరవుతామని తెలియజేశారు. దేవాది దేవుడైన జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ జన్మాష్టమి వేడుకలు ఊరు ఎరిగింపు పల్లకి సేవ కార్యక్రమాలు పూర్వకాలంలో 11 రోజులు వేడుకలుగా ఉండేవని కాలక్రమమున తగ్గిపోయాయని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మళ్లీ పూర్వ వైభవం తెలియజేసి జన్మాష్టమి వేడుకలను 11 రోజులు చేసే విధంగా దైవ విధానాన్ని తెలియజేశారని, ఆధ్యాత్మిక గ్రంథాలు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 గ్రంథాలు రచించి అందించారని ఎంతో విలువైన దైవ జ్ఞానము ఆ గ్రంథాల్లో ఉంది అనే విషయం ప్రజలందరూ గమనించాలని ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో దైవభావంతో నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ను పూజ కార్యక్రమంలో పాల్గొని దైవ జ్ఞాన అనుగ్రహాన్ని పొందవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, శ్రీరామోజు సతీష్ చారి,కందుకూరి మహేష్ చారి, బోయినపల్లి సంతోష్, పాల్గొన్నారు.




# కొత్త దుకాణాలు లేనట్లేనా..!

**జగిత్యాల, ఆగస్టు 5 :** ప్రభుత్వం జిల్లాలో అదనపు మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. ఇప్పటివరకు ఉన్న పాత దుకాణాలకు మాత్రమే త్వరలో టెండర్ల కోసం షెడ్యూల్ జారీ చేసేందుకు ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తోంది. సాధారణంగా ఉన్న దుకాణాల కంటే అదనంగా పెంచాలంటే కొత్త జనాభా లెక్కలు రావాల్సి ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం సగటున ప్రతి 5 వేల మందికి ఒక మద్యం దుకాణం చొప్పున అధికారులు గతంలోనే పెంచారు. వాటి ప్రకారం ప్రస్తుతం జిల్లాలో 71 మద్యం దుకాణాలు, 19 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. ఇప్పుడు అదనంగా షాపులకు అనుమతి ఇవ్వకుండా ఉన్న దుకాణాలకే టెండర్లు పిలువనున్నారు. జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, 385 గ్రామ పంచాయతీలున్నాయి. ఒక్కో వార్డుకు రెండు నుంచి మూడు లెక్కన కేటాయించారు. ఆయా క్లస్టర్ల పరిధిలో ఉన్న షాపులు ఏవైనా సక్రమంగా నడవడం లేదని, దరఖాస్తు చేసుకుంటే ఆ క్లస్టర్ పరిధిలోనే ఒకే స్లాబ్ విధానం ఉన్న ప్రాంతానికి మద్యం షాపును మార్చుకునేందుకు అనుమతి ఇస్తారు. జిల్లాలో క్లస్టర్ జనాభా స్లాబ్‌ను బట్టి షాపుల లైసెన్స్ ఫీజులను ఖరారు చేశారు. 5 వేల జనాభా ఉంటే రూ.50 లక్షల లైసెన్సు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. 5వేల నుంచి 10 వేల జనాభా ఉన్న చోట రూ.55 లక్షలు, 10వేల నుంచి 50 వేల జనాభా ఉంటే రూ.60 లక్షలు చెల్లించాలి. 50 వేల నుంచి లక్ష జనాభా ఉంటే రూ.65 లక్షలు, జనాభా లక్షకు ఆ పైన ఉంటే రూ.కోటి లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా స్లాబ్‌ల విధానం అమలు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 71 మద్యం షాపులు ఉండగా అందులో కొన్ని షాపులు మాత్రమే పది రెట్ల రెవెన్యూ దాటాయి. మిగిలినవి ఏడెనిమిది రెట్లు మాత్రమే అమ్మకాల లక్ష్యాన్ని దాటాయి. ఇంకా నాలుగు నెలల గడువు ఉండడంతో అన్ని షాపులు పది రెట్ల అమ్మకాలను దాటే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఏదైనా ఒక షాపులో ఆ మేరకు అమ్మకాలు జరక్కపోతే ఆ క్లస్టర్ పరిధిలో అదే స్లాబ్ విధానం ఉన్న ప్రాంతానికి మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తారు. రెండేళ్ల కిందట జిల్లాలోని 155 మద్యం షాపులకు టెండర్లు పిలువగా 2,636 దరఖాస్తులు వచ్చాయి. కొన్ని షాపులకు పెద్దఎత్తున దరఖాస్తులు వచ్చాయి. జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ దుకాణానికి 80 మంది పోటీ పడి దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోనే ఈ దుకాణానికి అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి. పోటీ పడిన వారిలో కొందరు ఐదారు దరఖాస్తు చేయగా డ్రాలో అవకాశం కల్పించారు. జిల్లాలో త్వరలోనే మద్యం దుకాణాల టెండర్లకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. 2023లో ఆగస్టు 21న టెండర్లు పిలిచి డ్రా తీశారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి కొత్త షాపులు తెరిచారు. ప్రస్తుతం జిల్లాలోని 71 మద్యం షాపుల లైసెన్స్ గడువు నవంబరు 30తో ముగియనుంది.

# తల్లిపాలు శిశువుకు మేలు

### అంగన్వాడి టీచర్ పి. విజయలక్ష్మి



**చెన్నారావుపేట ఆగస్టు 5(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామం అంగన్వాడి టీచర్ ఊడుగుల రజిత, అధ్యక్షతన అంగన్వాడి సెంటర్లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ పి విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాల వల్ల కలిగే లాభాలు అనేకంగా ఉన్నాయని ఆమె అన్నారు. పుట్టిన బిడ్డలకు వెంటనే తల్లి దగ్గర నుండి మొర్రుపాలు తాగించడం వల్ల శిశువుకు రోగని నిర్ధారణ శక్తి పెరుగుతుందని ఆమె అన్నారు. తల్లిపాలలో విటమిన్స్ ఎక్కువ శాతం ఉంటాయని,అందువల్ల పుట్టిన శిశువు ఎదుగుదలకు,రోగ నిర్ధర శక్తి పెరగడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు,ఆరు నెలల వరకు పుట్టిన శిశువుకు తల్లిపాలు మాత్రమే తాగించాలని తల్లులకు వివరించారు,ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్ వేదప్రకాష్, అంగన్వాడి ఆయాలు ఏ.నీలమ్మ, ఆర్.కట్టమ్మా, ఎం.శారద, మరియు చిన్నపిల్లల తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనమే ప్రకృతికి అందం

### మానవ మనుగడకు మనిషికి ఆహ్లాదకరం

### పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎస్సై రాజేష్ రెడ్డి




**చెన్నారావుపేట ఆగస్టు 5( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం పోలీస్ స్టేషన్ ఆవరణలో వనమోత్సవం లో భాగంగా ఎస్ఐ రాజేష్ రెడ్డి సిబ్బందితో కలిసి కొన్ని పండ్ల మొక్కలైన జామ, నేరేడు, బంగనపల్లె మామిడి మొక్కలను ఆహ్లాదకరమైన పూల మొక్కల నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ. మానవాళి మనుగడకు భవిష్యత్ తరాలకు వృక్షాలు భగవంతుని ప్రతిరూపాలు పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలన్నారు. అదే విధంగా మొక్కలను నాటి వృక్షాలను కాపాడితే అవి మనల్ని రక్షిస్తాయి. అదేవిధంగా మనిషికి గాలి నీడ కాలుష్య నివారణకు మనకు ఆక్సిజన్ మరియు ఆరోగ్య ఫలములు అందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు అన్ని రకాల చెట్ల మొక్కలను వృక్షాలను బాధ్యతగా తీసుకొని స్వయంకృషితో పాటు పదాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి, కానిస్టేబుల్స్ క్రాంతి కుమార్, జగదీష్, స్వామి, యాకన్న, పూలమ్మ, సురేష్, ఈశ్వరయ్య, నాయకులు గాదె భద్రయ్య, కూస సుదర్శన్, చేలుకలపెల్లి రాజు, జాటోత్ అనిల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ దశలో ఆగిన పశువైద్యశాల

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు: 5 (ప్రజాజ్యోతి):** గొల్లపల్లి గ్రామంలో పశువైద్యశాల నిర్మాణం అసంపూర్తిగా పనులు నిలిచి పోవడంతో పాడి రైతులు, పశు వైద్యశాల సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం రోజున అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణాన్ని పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళుగా కొనసాగుతున్న నిర్మాణ పనులు ఇంకెప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు.